

## పాతబస్తీలో వైభవంగా
## హారేక్రిష్ణ నామ్ సంకీర్తన ఊరేగింపు

చార్మినార్, మార్చి 3 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఆదివారం శ్రీ హారేక్రిష్ణ నామ్ సంకీర్తన ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. కులీకుతుబ్ షా స్టేడియం నుంచి ప్రారంభమైన ఊరేగింపు గుల్జారా హౌస్, చార్‌కమాన్, చార్మినార్, చేలాపురతో పాటు పలు ప్రాంతాలలో కొనసాగిన అనంతరం తిరిగి స్టేడియంకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్, ప్రతినిధులు నిమయ్ మల్లిక్, మందిరా నస్కర్, కార్తీక్, జగో, వికాస్, శంకర్, హేమంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

# కోడ్ వచ్చేలోపే.. మెట్రో రెండో దశకు శంకుస్థాపన



**ఇదీ మెట్రో రెండవ దశ**

- ఎంజిబిఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఫలక్‌నుమావరకు (5.5.కి.మీ)
- ఫలక్‌నుమా నుంచి చంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్స్ వరకు (1.5.కి.మీ)
- నాగోల్ మెట్రోస్టేషన్ నుంచి ఎల్‌బి.నగర్ మెట్రో స్టేషన్ వరకు, అక్కడి నుంచి చంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్స్, మైలార్‌దేవపల్లి, పి7 రోడ్డు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు (మొత్తం 29.కి.మీ)
- మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఆరాంఘర్ మీదుగా రాజేంద్రనగర్‌లో ప్రతిపాదించిన హైకోర్టు ప్రాంగణం వరకు (4.కి.మీ)
- రాయదుర్గ్ మెట్రోస్టేషన్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్, నానక్‌రామ్ గూడజంక్షన్, విప్రో జంక్షన్, అమెరికన్ కాన్సులేట్(ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) వరకు (8.కి.మీ)
- మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి బిహెచ్ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు(14.కి.మీ)
- ఎల్‌బి.నగర్ మెట్రోస్టేషన్ నుంచి వనస్థలిపురం, హయత్‌నగర్ వరకు(8.కి.మీ)

- ■ **ఎన్నికలకు ముందే మెట్రో రెండవ దశ పనులు**
- ■ **పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న అధికారులు**
- ■ **70కి.మీ రెండవదశకు రూ.18,900కోట్ల వ్యయం**

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త : మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులో తొలుత పాతబస్తీ మెట్రోని, విమానాశ్రమం వరకు మెట్రోని చేపట్టాలనే ఆలోచనలో సర్కారు ఉంది. గత కొంతకాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న హైదరాబాద్ మెట్రో-2 రెండవదశ పనులు ఊపందుకున్నాయి. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి మెట్రో రెండవ దశ పనులపై సమీక్ష నిర్వహించి ప్రారంభానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గతంలో ఈ పనులకు కొన్ని అడ్డంకులు రావడంతో పనులకు తాత్కాలిక బ్రేక్ పడిన విషయం తెలిసిందే. మరో నెల రోజుల్లో లోక్‌సభ ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ ఎలాగైనా సరే పనుల ప్రారంభోత్సవానికి సన్నాహాలుచేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉండడంతో అధికారులు అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ఈ పనులకు సంబంధించిన కేంద్రం, రాష్ట్రం ఇరువురు ఖర్చు భరించాల్సి ఉంటుంది. ఇందులో 35శాతం నిధులను కేంద్రం, మరో 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతుండడం, మిగతా మొత్తాన్ని రుణాలను సేకరిస్తారు. ఈ రుణాలను అందించడంతో ప్రస్తుతం కేవలం జైకా మాత్రమే అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థపైనే ఆశలు పెట్టుకుంది. 70 కిలోమీటర్ల మేర నిర్మించబోతున్న మెట్రో రెండవ దశకు అయ్యే ఖర్చు రూ.18,900కోట్ల వ్యయంలో కొంత మొత్తాన్ని బ్యాంకులు, జైకా లాంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఈ క్రమంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల బృందం జైకా ప్రతినిధులతో సమావేశమైన సంగతి తెలిసిందే. నగరంలో నాలుగువైపుల రెండవ దశ విస్తరణలో భాగంగా ముందుగా నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టు మార్గాలపై సర్వేలు, అధ్యాయనాలు చేపట్టిన అధికారులు, మరోవైపు

మిగతా సిటీ 3వ పేజీలో

# ఇక చుక్కలే

## మార్చి ప్రారంభంలోనే మండిపోతున్న భానుడు

**నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మార్చి మొదటి వారంలో పగటి ఉష్ణోగ్రతలు 36.37 డిగ్రీల వరకు నమోదవుతుండటంతో పగటిపూట వేడిగాలులు మంటపుట్టిస్తున్నాయి.ఆదివారం కార్వాన్‌లో అత్యధికంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాప్రా, సరూన్‌నగర్‌లలో 36.3 డిగ్రీలు, బాలానగర్‌లో 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.**

గతేడాదిలో పోలిస్తే ఇది ఎక్కువ. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.



**పెరిగిన ఎండ తీవ్రత**

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త : గతవారం రోజులుగా నిత్యం ఎండ తీవ్రత పెరుగుతూ వస్తోంది. ఐదు రోజుల క్రితం 33.6 డిగ్రీలు ఉన్న ఎండ..ప్రస్తుతం నరపతి రోజు 35 డిగ్రల కంటే ఎక్కువ ఎండ ఉండటంతో నగరవాసులు ఇబ్బంది పడుతున్నారు. మార్చి రెండో వారం నాటికి గ్రేటర్ లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశాలుంటాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ఉదయం9 గంటల ఉంచే ఎండ ప్రభావం మొదలై మధ్యాహ్నం 12-3 గంటల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎండలు ఇంతగా ఉంటే ఏప్రిల్, మేలో నగరవాసులకు చుక్కలు చూసే అవ కాశం ఉంది. ఈసారి ఎండకాలంలోనే లోక్‌సభ ఎన్నికలు నిర్వహించను న్నారు. దీంతో ఎండల్లో ఎలా తిరగాలని నేతలు భయపడు తున్నారు. మూలకున్న కూలర్లను తీసి దుమ్ము దులిపి వాడడం మొదలుపెట్టారు. చలి తగ్గడంతో రాత్రి వేళల్లో ఫ్యాన్ల వినియోగం కూడా భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. ఇక ఏసీల వాడకం కూడా పెరిగింది. దీంతో కూలర్లు, ఏసీలకు గిరాకీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. మరోవైపు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో విద్యు త్ వినియోగం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం 3,100 మెగా వాట్ల డిమాండ్ ఉండగా, రాత్రి 2,697 మెగావాట్లుగా ఉంది. గతేడాదిలో పోలిస్తే ఇది ఎక్కువ. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే తలసాని



**ఆదయ్య నగర్‌లో వాలీబాల్ టోర్నమెంట్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

కంటోన్మెంట్, మార్చి 3 ప్రభాతవార్త: క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్య నగర్ ప్లే గ్రౌండ్‌లో కాసాల రామస్వామి లక్ష్మి దేవి, మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్స్‌ను తలసాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారాలను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా తీసుకొని రాష్ట్ర, జాతీయ పోటీల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలీ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు దినేశ్ ఆనంద్, కార్యదర్శి విజయానంద్, ప్రతినిధులు మల్లేశ్, బీమ్‌రావ్, త్రిబువన్‌లు పాల్గొన్నారు.

## వచన కవిత్వానికి వస్తు వైవిధ్యం శిల్ప నవ్యత ఉండాలి

నాంపల్లి, మార్చి 3 ప్రభాతవార్త : వచన కవిత్వం వ్రాయడానికి నియమాలంటూ ఏమీలేకపోయినా వస్తు వైవిధ్యం, శిల్ప నవ్యత ఉండాలని, పాఠకులకు ఆసక్తి కలిగించే శీర్షికతో మొదలుపెట్టి కడదాకా కవితను చదివించేటట్లు మంచి ఎత్తుగత, నిర్వహణా దక్షత, ఆకట్టుకునే ముగింపు చాలా అవసరమని వక్తలు అన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో తెలుగు సాహిత్య వికాసానికి కొత్తతరాన్ని తయారుచేయాలన్న తత్సంకల్పంతో పరిషత్తు నిర్వహిస్తున్న కార్యక్రమాల పరంపరలో ఆదివారం ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి యువ కవయిత్రుల అధ్యయన శిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాలకు చెందిన డిగ్రీస్థాయి విద్యార్థినులు 80మంది కిపైగా హాజరై కవిత్వ రచనలో మెళకువలను నేర్చుకున్నారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామానుజరావు, డా. సి.నారాయణరెడ్డి వంటి మహనీయులు నడిపి నిలిపిన సారస్వత పరిషత్తు తెలుగు భాషా సంస్కృతిల పరిరక్షణకు నిరంతర కృషిచేస్తుందన్నారు. ఈ అధ్యయన శిబిరంలో ప్రముఖ కవులు డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి ప్రధానోపన్యాసం చేయగా, దర్భశయనం శ్రీనివాసాచార్య, డా. దాసోజు పద్మావతి, గరిపెల్లి అశోక్ తదితరులు ప్రసంగించారు. చివరిగా ప్రముఖ కవులను ఘనంగా సత్కరించారు.

## టిఎస్ఆర్‌టిసి బస్సుల్లో లక్కీడ్రా అవకాశం

బేగంబజార్, మార్చి 3ప్రభాతవార్త: గత సంవత్సరం దసరా పండుగ సందర్భంగా టిఎస్ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు తెలంగాణాలోని అన్ని ఆర్‌టిసి డిపోలల్లో లక్కీ డ్రా అవకాశం కల్పించారు. ఈమేరకు లక్కీడ్రా గెలిచిన విజేతలకు సోమవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో నగదు బహుమతులను అందచేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా ఆర్‌టిసి మేనేజర్ ఎ.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆ లక్కీడ్రాలో ఐదుమంది మహిళలు, ఐదుమంది పురుష్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారికి సోమవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో మధ్యాహ్నం మూడుగంటలకు ఆర్‌టిసిసి ఉన్నతాధికారుల సమక్షంలో విజేతలకు బహుమతులను అందచేయడం జరుగుతుందన్నారు.

## ట్యాంక్‌బండ్‌పై సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు హర్షణీయం

**రాష్ట్ర గౌడ కల్లు గీతా సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధులు**



**చిక్కడపల్లిలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న గౌడ సంఘాల ప్రతినిధులు**

హైదరాబాద్, మార్చి 3 ప్రబాతవార్త : నిజాం నిరంకుశ పాలనకు విరుద్ధంగా, అణగారిన వర్గాలకు అండగా పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయ్ పాపన్న విగ్రహంను ట్యాంక్‌బండ్‌పై పెడ్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హార్షణీయమని గౌడ కుల సంఘాల పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఆదివారం చిక్కడపల్లిలోని కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్ కుమార్‌గౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణలో దొరల గడీలకు, జమీందారులు, జాగీర్ దారులు, భూ స్వాముల ఆదిపత్యం ఎదురించి పేదలను వెట్టి చాకిరి, బానిసత్వం నుంచి విముక్తులను చేశారని గుర్తు చేశారు. ఆనాడు అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కోసం పాన్న గౌడ్ చేసిన పోరాటాలు అనితర సాధ్యమన్నారు. అంతటి పోరాట వీరుడి విగ్రహం ట్యాంక్‌బండ్‌పై పెట్టేందుకు సీఎం ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం గర్వంగా ఉందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి రోజుకు ట్యాంక్‌బండ్‌పై విగ్రహం ప్రారంభించేందుకు సంబంధిత శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించడం పట్ల గౌడ జాతి సీఎంకు ప్రత్యేకంగా ఋణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గడ్డమీది విజయ్ కుమార్‌గౌడ్, పోతగాని ఐలన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**పిల్లలకు పోలియో చుక్కలను వేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: పిల్లలకు పోలియో చుక్కలను వేసి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హైదరాబాద్ ఇన్‌చార్జి, మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చింతల్‌బస్తీ యుపిహెచ్‌సిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పొన్నం ప్రారంభించారు. భారతదేశ ప్రజల సహకారంతో భారత ప్రభుత్వం 27వ సారి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రజల సహకారం లేకపోతే ఈ కార్యక్రమం విజయవంతం కాదన్నారు. ఆదివారం పోలియో రహిత దేశంగా మారిందంటనే నిరంతర కార్యక్రమం వల్లే అన్నారు. హైదరాబాద్‌లో 2007 తర్వాత ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదన్నారు. దేశంలో 2011 తర్వాత ఒక పోలియో కేసు కూడా రాలేదన్నారు. 2012లో భారతదేశం పోలియో రహిత దేశంగా ప్రకటించబడిందని అన్నారు. నగరంలో 2800 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్‌స్టాప్‌లలో, హాస్పిటల్‌లు, 85 ట్రాన్సిట్ పాయింట్స్, 123 మొబైల్ బృందాల ద్వారా ఈ కార్యక్రమం నడుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఈనెల 4, 5, 6 తేదీల్లో 11వేల మంది సిబ్బంది హైదరాబాద్‌లో ఇంటింటికీ తిరుగుతున్నారని అన్నారు. సరోజినీ, నిలోఫర్, ఎంజీఎం హాస్పిటల్‌లు డెవలప్ చేయాలని ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కోరారని, త్వరలో ఆ హాస్పిటల్‌లని సందర్శిస్తా అన్నారు. సమస్యలు తెలుసుకొని పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పిల్లలందరినీ చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి, డిఎంహెచ్ఓ వెంకటి పాల్గొన్నారు.

## వాల్మీకి రామాయణం పరమ ప్రామాణిక గ్రంథం



**కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మశ్రీ డాక్టర్ అన్నదానం చిదంబరశాస్త్రి**

చిక్కడపల్లి, మార్చి 3 ప్రభాతవార్త: వాల్మీకి విరచిత 24వేల శ్లోకాలతో ఉన్న రామాయణం పరమ ప్రామాణిక గ్రంథం అని ప్రముఖ ప్రవచనకర్త అన్నదానం చిదంబర శాస్త్రి అన్నారు. మానవధర్మం ఏది అనుసరణీయం అనే విషయమే రామాయణ మహాకావ్యం మూలమని అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకటదీక్షితులు కళావేదికలో గానసభ సౌజన్యంతో కాసలనాడు కుటుంబం సంయుక్త ఆధ్వర్యంలో అయోధ్య రామవిగ్రహ యంత్రజప సంస్కార అనుష్టాన తపస్వీ, సూక్తిసుధాకర, ఆధ్యాత్మికరత్న, నవబ్రహ్మోపాసక, ప్రవచనప్రభాకర, అభినవ రామదాసు బిరుదాంకితులు బ్రహ్మశ్రీ డాక్టర్ అన్నదానం చిదంబరశాస్త్రికి అభినందన సత్కార కార్యక్రమం జరిగింది.

## కబ్జాదారుల నుండి ప్లాట్లు కాపాడండి

**గ్రీన్‌ఫీల్డ్స్ వాసులు వేడుకోలు**

**ధరణిలో ఉన్న లొసుగులను ఆసారాగా చేసుకున్న రియల్టర్లు**

**ఓఆర్‌సి, పట్టా పాస్‌పుస్తకాలుపై సమగ్ర విచారణకు బాధితుల డిమాండ్**



**మీడియాతో గ్రీన్‌ఫీల్డ్స్ వాసులు**

అల్వాల్, మార్చి 3 ప్రభాతవార్త: మూడున్నర దశాబ్దాలు నుంచి కోర్టు వివాదాలంతో నలుగుతున్న భూములు అవి. కానాజీ గూడ గ్రీన్‌ఫీల్డ్స్ భూములు అంటే ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తెలియని వారు ఉండరు. 1987లో లేవుట్ కాగా 1989 నుంచి పెద్ద సంఖ్యలో మద్య తరగతి ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేశారు. సొంతింటి కల నెరవేరుతుందనే గంపెడాశతో ఉన్న వారి కలలు నేటికి కలలుగానే మిగిలాయి. పైసా పైసా కూడబెట్టి కొన్న ఇంటి స్థలాలు రియల్టర్లు, ప్రభుత్వం మద్య నలిగి న్యాయవివాదాలు ముసిరాయి. వివాదాలు సమిసి పోయే ఆస్కారం లేని పరిస్థితిలో గ్రీన్‌ఫీల్డ్స్ భూములు మొత్తాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మూడున్నర దశాబ్ధాలు నుంచి ఇప్పటికి కోర్టు కేసులు నడుస్తూనే ఉన్నాయి. రాజకీయ పెద్ద తలకాయలు ఈ భూములు విషయంలో తలదూర్చి జైలుకు వెళ్ళిన వారు ఉన్నారు. నేడు మరలా ఈ భూములు వివాదం తెరపైకి వచ్చింది. గ్రీన్‌ఫీల్డ్స్ సర్వే నెంబరు 386లోని సుమారు 5 ఎకరాలు చుట్టూ ప్రైవేటు వ్యక్తులు రేకులు ప్రహరీ ఏర్పాటు చేశారు. రెండు దఫాలుగా ఎల్ఆర్ఎస్ కోసం వారు ధరఖాస్తులు చేసుకున్నారు. కోర్టు వివాదాలు స్టేటస్‌కోలు ఉన్న నేపధ్యంలో ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను ప్రభుత్తం పరిగణలోకి తీసుకోలేదు. లేవుట్‌లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఉండడంతో పాటుగా విద్యుత్ శాఖ వీది దీపాలు ఏర్పాటు చేసింది. మరో వింత ఏమిటంటే ఇళ్ళు ఉన్న వారికి జిహెచ్ఎంసి ఇంటి నెంబర్లు ఇవ్వగా ఆస్తి పన్నును సైతం చెల్లిస్తున్నారు.

**2023 జులైలో పట్టా పాస్ పుస్తకం..** గ్రీన్‌ఫీల్డ్స్ భూములు అంటేనే రెవెన్యూ యంత్రాంగంలో గుబులు ఉంటుంది. న్యాయపరమైన వివాదాలు సంవత్సరాలు కాలంగా ఉన్న నేపథ్యంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కత్తిమీద సాము లాంటిదే. ఇటువంటి పరిస్థితిలో 2023లో సర్వే నెంబరు 385లోని సుమారు 5 ఎకరాలకు సంబంధించిన భూమికి పట్టా పాస్ పుస్తకం తెరపైకి రావడం చర్చాంశనీయంగా మారింది. న్యాయ వివాదాలు ఇప్పటికి కొనసాగుతున్న నేపధ్యం ఒక వైపు కాగా 1989లో లేవుట్ అయిన భూమికి పాస్ పుస్తకం రావడం విశేషం. వ్యవసాయంలో ఉన్న భూములకు మాత్రమే పట్టా పాస్ పుస్తకాలు అనేవి సాధారణంగా రెవెన్యూ యంత్రాంగం మంజూరు చేస్తుంది. లేఅవుట్ అయ్యి పైగా న్యాయవివాదాలు ఉన్న భూములు వ్యవసాయ భూమ్ములుగా అధికార యంత్రాంగానికి ఎలా కనపడ్డాయో తెలియని పరిస్థితి. ప్రస్తుతం వివాదానికి కేంద్రమైన

మిగతా సిటీ 3వ పేజీలో

## మల్లన్న నామ స్మరణంతో మార్మోగిన మణికొండ

**ప్రత్యేక పూజలు చేసిన అన్ని పార్టీల నాయకులు**



**మణికొండలోని మల్లన్న స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

నార్సింగి, మార్చి 3 ప్రబాతవార్త : ఆదివారం గండిపేట మండలంలోని మణికొండ గ్రామం ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 10.గంటల వరకు మల్లన్న స్వామి గానామృతమే వినిపించింది. మల్లన్న నామ స్మరణం తో మణికొండ గ్రామం మారుమ్రోగి పోయింది. శాస్త్రోక్తంగా, వందలాది మంది భక్తుల జయ జయ ధ్వనుల మధ్య మల్లన్న కళ్యాణ వేడుక కనుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో అన్ని పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజలలో భక్తిభావాన్ని పెంపొందిచే ప్రసంగాలు చేశారు. ఆధ్యాత్మిక చింత నతోనే మనలో భక్తి పెరుగుతుందని, భక్తిమార్గమే మనలను ముక్తికి దగ్గర చేస్తుందని, ముక్తిని పొందేడమే మానవుల అంతిమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మంను, సంస్కృతి, సాంప్రదాయాలను మనం ఆచరించాలని, మన బిడ్డలకు మన ధర్మం గొప్పతనంను వివరించాలన్నారు. మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుందని, రోజంతా ఉత్సాహంగా ఉండే శక్తిని మనకు దేవాలయాలు ఇస్తాయని బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు వివరించారు. బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, బీరప్ప పాల్గొన్నారు.

## సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర కీలకం

**శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్ బండ ప్రకాశ్ ముదిరాజ్**



**డిప్యూటీ ఛైర్మెన్ బండ ప్రకాశ్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ శాసనసభులు కె.పి.వివేకానంద్‌లను సత్కరిస్తున్న దృశ్యం**

కుత్బుల్లాపూర్, మార్చి 3 ప్రభాత వార్త: సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు పాత్ర కీలకమని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఐడిపిఎల్ గుడెన్‌మెట్‌లో రివైవ్ హాస్పిటల్‌ను ఆయన కుత్బుల్లాపూర్ శాసనసబ్యులు కె.పి.వివేకానంద్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్.సాయిబాబా, డాక్టర్.రవికుమార్‌ల ఆధ్వర్యంలో ఆసుపత్రి వివిధ విభాగాలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు దైవంతో సమామని వైద్యుల సేవలు నిరుపేద, సామాన్య ప్రజలకు మరింత చేరువయ్యేందుకు తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు. స్థానిక కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్; కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, మాజీ కౌన్సిలర్లు కటకం జయరాం, ఆసుపత్రి నిర్వాహాకులు డాక్టర్లు సాయిబాబా, రవికుమార్ పాల్గొన్నారు.



## ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 3 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్ల మెంట్ బిజెపి అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌కు టికెట్ ఖరారు చేసినందుకు కంటోన్మెంట్ నియోజకవర్గం బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ ఈటెల రాజేందర్‌కు శాలువకప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే సహించేది లేదు

కంటోన్మెంట్, మార్చి 3 ప్రభాతవార్త: ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ హెచ్చరించారు. మారేడ్‌పల్లి ట్రాఫిక్ పిఎస్ పరిధి లోని వివిధ ప్రధాన రహదారుల పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లపై అక్రమంగా కొనసాగిస్తున్న దుకాణాలను, తోపుడు బండ్లను వారు తొలగించారు. రాకపోకలకు అంతరాయం కలుగకుండా ప్రజలు సహకరించాలన్నారు. ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్ జిల్లా ఏర్పాటుకు కృషి

**రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్**



రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న లష్కర్ సాధన సమితి సభ్యులు

సికింద్రాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: లష్కర్ జిల్లా ఏర్పాటు కోసం కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ హామి ఇచ్చారు. ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గల ఆయన కార్యాలయంలో లష్కర్ సాధన సమితి సభ్యులతో పాటు అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. లష్కర్ జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. స్పందించిన రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందే సికింద్రాబాద్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీకి తానే అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నా చెప్పారు. ప్రభుత్వ పరంగా జిల్లా ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లి లష్కర్ జిల్లా ఏర్పాటు విధంగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యాక్రమంలో ప్రధానకార్యాదర్శి బాలరాజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, కృష్ణ ముదిరాజ్, అశోక్ పాల్గొన్నారు.

**దుండిగల్ పురపాలిక సంఘం కార్యాలయంలో రెవెన్యూ మేళా**

దుండిగల్, మార్చి 3 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక సంఘం కార్యాలయంలో ఆదివారం రెవిన్యూ మేళాను కమీషనర్ ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లా డుతూ రెవిన్యూమేళాలో ఆస్తిపన్నుకు సంబంధించిన సమస్య లను స్వీకరిస్తారన్నారు. వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అదివారం, మంగళవారం, గురువారం రెవిన్యూమేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పెడల్లింగ్ ఇంటూ సెవెంత్ ఇయర్ వేడుకలు




పేట్ బషీరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త : జీడిమెట్ల విలేజ్ డాకాథ్లోన్‌లో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం పెడల్లింగ్ ఇంటూ సెవెంత్ ఇయర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద, వెటర్నన్ అథ్లెట్ ఎంఎల్ఆర్ఐటి సంస్థల అధినేత మర్రి లక్ష్మణ్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైక్లింగ్ దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా అలసటను తొలగిస్తూ చురుకుదనాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ గ్రూప్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సద్ధిరాములు, సుధాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, ఎల్లాగౌడ్, ఇస్మాయిల్ పాల్గన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాహుల్,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్,చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్‌లు వినతి పత్రాలు అందజేశారు





చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కమిషనర్ సత్యనారాయణరావు, భౌరంపేటలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ నర్సారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అడ్డగుట్టలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న, మెడికల్ ఆఫీసర్‌డాక్టర్ సాయిశంకర్ తదితరులు





అంబేద్కర్ నగర్ బస్తీ దావఖానలో పోలియో చుక్కలు వేస్తున్న కాంగ్రెస్ నేత బాబురావ్, 1వ వార్డు బాపూజీ నగర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న జంపనప్రతాప్ తదితరులు , చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మహేందర్





పర్వత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పోలీయో చుక్కలు వేస్తున్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్, చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మర్రి, చిన్నారి పోలియో చుక్కలు వేస్తున్న సత్యం శ్రీరంగం

# పోలియో రహిత సమాజానికి నడుం బిగించాలి

**రెండు చుక్కలతో పోలియో రహిత సమాజం: కమిషనర్ సత్యనారాయణరావు**

**దుండిగల్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ పుర పాలిక పరిది గాగిల్లాపూర్‌లోని వార్డు కార్యాలయంలో నిర్వ హించిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని కమిషనర్ సత్యనారా యణరావు ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లా డుతూ నిండు జీవితాన్ని రెండు పోలియో చుక్కలతో కాపాడుకోవచ్చున్నారు. ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యం భారీన పడకుండా కట్టడి చేయవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సాత్విక్ పాల్గొన్నారు.

**చిన్నారుల నిండు జీవితానికి పోలియో చుక్కలు ఎంతో అవసరం : లింగాని**

**కంటోన్మెంట్..** చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్ర మాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.హెచ్.ఓ.డాక్టర్ జయశ్రీ, అడ్డగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిశంకర్, బిఆర్ఎస్ నాయకులు మహ్మద్, మల్లేశ్, రవి, గోపి, శివశంకర్, రామ స్వామిలు పాల్గొన్నారు.

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కొంతం దీపిక**

పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం మారేడ్‌పల్లి అల్లాడి పెంటయ్య నగర్, ఎల్.శంకర్ నగర్, అంబేద్కర్ నగర్‌లలో నిర్వహించిన పల్స్ పోలియో కేంద్రా లను ఆమె సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలను వేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిశంకర్, బిజెపి నాయకులు చిన్న వీరయ్య, గోనె సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ నగర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కాంగ్రెస్ నేత బాబురావ్**

రైల్ నిలయం అంబేద్కర్ బస్తీ దావఖానాలో నిర్వహిం చిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు డి.బాబురావ్ ప్రారంభించారు. 5 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 5 వరకు కొనసాగుతుందన్నారు.

**పోలియో వ్యాధి నివారణకు పోలియో చుక్కలు ఎంతో అవసరం : జంపనప్రతాప్**

పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పోలియో వ్యాధి నివారణకు పోలియో చుక్కలు ఎంతో అవసరమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. పల్స్ పోలియో సందర్భంగా ఆదివారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లి, 1,6 వార్డులలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను ఆయన సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు ఎసిబ్బంది రామక్రిష్ణ, ముఖేశ్, వర, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**పోలియో రహిత సమాజానికై కృషి చేద్దాం : మహేందర్ నాయక్**

**మూసాపేట..** పోలియో రహిత సమాజానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దీనబంధుకాలనీ సొసైటీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ మాలోత్ మహేందర్ నాయక్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం సొసైటీ కార్యాలయంలో కాలనీలోని చిన్నారులకు మహేందర్ నాయక్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు బాధ్యతగా నడుచుకొని చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలని కోరారు. పోలియో రహిత సమాజానికై పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎన్.మంజుల, ఆశావర్కర్లు, ఎం.కరుణ, బి.రాజేశ్వరి, సుశీలమ్మ పాల్గొన్నారు.

**యూసుఫ్‌గూడ..** అంగవైకల్యం లేని అందమైన బాల్యం చిన్నారుల హక్కు అనీ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నా రు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానం దనగర్ పర్వత్‌నగర్, జనప్రియ నగర్, శివాజీ నగర్, రాజీవ్ గాంధీనగర్ అంగన్‌వాడీ సెంటర్‌లలో బస్తీ దవాఖానా లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న 5సంవత్స రాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పర్వత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జ్ఞానదీప్ అనే చిన్నారికి పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈకార్యక్రమం లో పర్వత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ శాలిని రెడ్డి, సి.బ్రహ్మ, శ్రీనువాస్ రెడ్డి, సంజీవరెడ్డి, బద్రునాయక్, కళ్యాణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**పోలీయో రహిత సమాజాన్ని స్థాపించేందుకు నడుం బిగించాలి**

పోలీయో రహిత సమాజాన్ని స్థాపించేందుకు అందరు నడుం బిగించాలని బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసి సెక్ర టరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ప ల్స్ పోలీయోలో వివేకానంద నగర్ కమ్యూనీటి హాల్‌లో చిన్నారులకు పల్స్ పోలీయో చుక్కలు వేశారు.

**నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించండి..** పోలీయోపై విజయం సాధించండి అనీ కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు వద్ద ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలీయో చుక్కలు కేంద్రంలో ఆయన చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు.చిన్నారులు అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం అనీ పోలీయో చుక్కలు తప్పని సరిగా వేయించి పోలీయో రహిత సమాజాన్ని సృష్టిద్దాము అని పేర్కొన్నారు.

**వ్యాధులు రాకుండా పిల్లలను తల్లిదండ్రులు కాపాడుకోవాలి**

**సైఫాబాద్..** పిల్లలకు ఏలాంటి వ్యాధులు రాకుండా కాపా డుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉందని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వినియోగించుకోవాలని సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ రిజినల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి సూచిం చారు. ఆదివారం పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరిం చుకుని చిన్నారులకు పోలియో చుక్కలను వేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పిల్లలకు పోలియో వ్యాధి సోకకుండా ఉండేందుకు, పోలియో రహిత సమాజం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది జిరో నుంచి 5 ఏళ్ళ లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేస్తున్నదన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని పిల్లల్ని రక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు పాల్గొన్నారు.

**పల్స్ పోలియోను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**అల్వాల్..** అల్వాల్ ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా ఆయన వేయడం జరిగింది. స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్స్ పోలియోలో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసన్న కుమారి, సంగీత, సారిక, శ్వేత డిహెచ్ఓ అరుణ బిఆర్ఎస్ నేతలు డోలి రమేష్, మల్లేష్ గౌడ్, పరమేష్, విఎన్ రాజు, రమేష్, సరిత పాల్గొన్నారు.

**పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి: ఎమ్మెల్యే ముఠాగోపాల్**

**చిక్కడపల్లి..** బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వివేక్, బి.వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'ఆదివారం పల్స్‌పోలియో' కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో మహమ్మారిని రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు కె.రాజేం దర్, చంద్రశేఖర్, సిరిగిరి కిరణ్, సుభాష్, ఏఎన్ఎంలు లలిత, మరియమ్మ, కల్యాణి, రెహ్మాన్ పాల్గొన్నారు.

**మన పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయిద్దాం : సత్యం శ్రీరంగం**

**కెపిహెచ్‌బి కాలనీ..** కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ బస్తీ దవాఖానాలో పల్ స పోలియో కార్యక్రమంలో పాల్గొని పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని పిసిసి సభ్యులు, టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు అందరూ కూడా పిల్లలం దరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణరాజ్‌పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద నగర్ కమ్యూనిటీ హాల్‌లో చిన్నారులకు పల్స్ పోలీయో చుక్కలు వేస్తున్న బీజేపి మేడ్చల్ జిల్లా ఓబిసి సెక్రటరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్



యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పోలీయో చుక్కలు వేస్తున్న కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి



చిన్నారికి పోలీయో చుక్కలు వేస్తున్న డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి



చిన్న పిల్లలకు పోలియో చుక్కలను వేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న మేయర్ నీలారెడ్డి, కార్పోరేటర్ సురేష్‌రెడ్డి



పోలియో చుక్కలు వేస్తున్న కార్పోరేటర్ హేమలత సురేష్‌రెడ్డి



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సన్న శ్రీశైలం యాదవ్

**పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం**

**నిజాంపేట్..** జాతీయ ఇమ్యునైజేషన్ దినోత్స వాన్ని పురస్కరించుకుని జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం 12వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీ పేస్ 2 కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని మేయర్ కోలన్ నీలాగో పాల్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం చిన్నారుల కు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్ర మంలో కార్పోరేటర్ సురేష్‌రెడ్డి, వైద్య ఆరోగ్య అధికారి డా.నిర్మల, మహిళా నాయకురాలు సబిత జలందర్‌రెడ్డి, 12వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, వైద్య ఆరోగ్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రెండు చుక్కలు నిండు ప్రాణాలు**

**జీడిమెట్ల..** సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజయ మోడల్ స్కూల్, అరవై గజాలు, సుభాష్‌నగర్ తదితర ప్రాంతాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 130 డివిజన్ కార్పోరేటర్ హేమలత సురేష్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ సురేష్‌రెడ్డిలు విచ్చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, విజయ్ జహంగీర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

**కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో పోలియో చుక్కలు**

**కొంపల్లి..** కొంపల్లి పురపాలక సంఘ కార్యాల య ఆవరణలో, కొంపల్లి జెడ్‌పిహెచ్ఎస్ నందు, దూలపల్లి వార్డు ఆఫీస్ నందు, దూలపల్లి జెడ్‌పి హెచ్ఎస్ నందు, కొంపల్లి ము న్సిపల్ పరిధి లోని పలు ప్రాంతాలలో ఆదివారం నిర్వహిం చిన పల్స్ పోలియో కార్యక్రమంలో చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ పాల్గొని 5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, పలువురు వార్డు కౌన్సిలర్లు, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులకు న్యాయం చేయకపోతే సచివాలయం ముట్టడిస్తాం

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: గురుకుల టీచర్ పోస్టులకు అభ్యర్థుల రిక్రూట్‌మెంట్‌లో అసలు విషయాలు భయటపెట్టకుండా అర్థాంతరంగా రాత్రికి రాత్రే పరీక్షల ఫలితాలు బోర్డు విడుదల చేయడం పట్ల తెలంగాణ గురుకుల పరీక్షలు రాసిన బాధిత అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత అభ్యర్థులతో కలిసి లెక్చరర్ పి.అశోక్ మాట్లాడుతూ గురుకుల బోర్డు సరైన విధానాలు పాటించకపోవడం వల్ల ఒకే వ్యక్తి, 3, 4 ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు. కాని కింద ఉన్న అభ్యర్థులకు నష్టం జరుగుతున్నదని, దీంతో 4000 మంది గురుకుల అభ్యర్థులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాము, విజయ్‌మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌దళ్ పార్టీలో చేరిన యువజనులు

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ జాతీయ కార్యద ర్శి పి.వెంకటరాజేశ్వర్‌రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో సికింద్రాబాద్, చేవెళ్ళ లోకసభ నియోజవర్గాలోని 16 మంది యువజ నులు లోక్‌దళ్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. లోక్‌దళ్‌లో మంచిరెడ్డి వాసుదేవరెడ్డి నేతృత్వంలో గంగుల సుధాకర్, పోతుల మల్లారెడ్డి, వెంకటనర్సయ్య, నేతి సత్యనారాయణ పాల్గొన్నారు.

## వాడవాడలా పోలియో చుక్కలకు విశేష స్పందన

నార్సింగి, మార్చి 3 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమానికి గండిపేట్ మండలంలో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. మండల పరిధిలోని బండ్లగూడ, హైదర్షాకోట్, కిస్మత్‌పూర్, పుప్పాలగూడ, నెక్‌నాంపూర్, నార్సింగి, కోకాపేట్, మణికొండ, ఖానాపూర్, వట్టినాగుల పల్లి, గండిపేట్ తదితర గ్రామాలలో రూరల్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాలకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ చిన్నారులకు చుక్కల మందు వేసుకొని వెళ్లారు. మండల పరిధిలోని ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలలు, బస్టాపులు, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సెంటర్ల వద్దకు చిన్నారులను తరలించడంలో ఆయా గ్రామాలలో పని చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతులను చేశారు. అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయడం వలన అంగవైకల్యాంను కలిగించే పోలియో వ్యాధి రాదని, తప్పకుండా ప్రజలంతా తమ చిన్నారులకు ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు సెంటర్ల వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని శనివారం రాత్రే అధికారులు తమ గ్రామాల్లో చాటింపు వేయడం వలన ప్రజల్లో అనూహ్య స్పందన వచ్చింది. మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, నార్సింగి ఆసుపత్రిలో డాక్టర్ పద్మ, పలు బస్తీ దవాఖానాలో ఎఎన్ఎం అమృత తదితరులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



మణికొండలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

## లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జవాన్ కిసాన్ పార్టీ 523 స్థానాల్లో పోటి

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: దేశంలోని కోట్లాది మంది ప్రజల రక్షణ కోసం దేశ సరిహద్దుల్లో 24 గంటలు కాపలా కాస్తున్న సైనికులు, దేశ ప్రజలకు తిండి పెడుతున్న రైతులకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తడానికి, రాజకీయంగా జాగృతి చేయడానికి 'భారతీయ జవాన్ కిసాన్ పార్టీ' (బిజెకెపి) ని స్థాపించడం జరిగిందని పార్టీ నేతలు తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జాతీయ కన్వీనర్ రాధాకృష్ణన్, ఉపాధ్యక్షుడు కె.ఎస్.నాయర్, కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ నాయకులు గద్దెనెక్కి రైతులను, సైనికులను పూర్తిగా విస్మరిస్తున్నారని, ఇందుకు వ్యతిరేకంగా తాము రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మోహనరావు, బంగారు కృష్ణమూర్తి, బూర సైదయ్యగౌడ్, ఎం.డి.రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియోను శాశ్వతంగా తరిమికొడదాం: ఎమ్మెల్యే వివేకానంద



కుత్బుల్లాపూర్ డివిజన్‌బాపూనగర్‌లో స్థానిక మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్‌తో కలిసి చిన్నారులకు పల్స్‌పోలియో వాక్సిన్ వేస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌గౌడ్,నాయకులు బోలోజు కిశోర్‌చారి, సత్తిరెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 3 ప్రభాతవార్త: చిన్నారులకు రెండు చుక్కల పోలియో వాక్సిన్ వేయించి దేశంనుండి పోలియో మహమ్మారిని శాశ్వతంగా తరిమికొడదామని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కుత్బుల్లాపూర్ డివిజన్ బాపూ నగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు దూదిమెట్ల కృష్ణ యాదవ్, ప్రధానకార్యదర్శి బాబు, దేవాలయ కమిటీ సభ్యులు సుబ్బారావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిలుగా విచ్చేసి చిన్నారులకు పోలియో వాక్సిన్ చేశారు. ఈసందర్భంగా వాసనసభ్యులు కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ నిండైన జీవితానికి రెండు చుక్కలు ప్రతి తల్లిదండ్రి తమ బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ టిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సత్తిరెడ్డి, బోలోజు కిశోర్‌చారి, బాపూనగర్ సంక్షేమ సంఘ దూదిమెట్ల కృష్ణయాదవ్, ప్రధానకార్యదర్శి బాబు, దేవాలయ కమిటీ సభ్యులు సుబ్బారావు, కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీధర్, రాజు, మల్యాద్రి, గాంధీరెడ్డి, బాల్‌రెడ్డినగర్ అధ్యక్షులు దుర్గారెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**



ధర్నాలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

ధర్నాచౌక్, మార్చి 3, ప్రభాతవార్త: పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు అంజి, గుజ్జ సత్యం అధ్యక్షతన భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరు సంవత్సరాల క్రితం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు నేటికీ కొనసాగించటం ఏం న్యాయమని ప్రశ్నించారు. హాస్టల్ విద్యార్థులకు కేటాయించిన బడ్జెట్‌ను ప్రభుత్వం ఖర్చుగా భావించరాదని, నేటి విద్యార్థులపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, జ్ఞాన సమాజం ఏర్పడాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బీసీ నాయకులు రాజేందర్, అనంతయ్య, జి.కృష్ణయాదవ్, నరసింహాగౌడ్, రఘుపతి, వంశీమణికంత, విద్యార్థులు పాల్గొన్నారు.

## భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు

యూసుఫ్‌గూడ, మార్చి 3, ప్రభాతవార్త : బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం కాలనీ సైట్ 2లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి దేవస్థానం మల్లన్న స్వామి 16వ కళ్యాణోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 11గంటలకు స్వామి వారి కళ్యాణం, భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. 1గంటకు పెద్ద పట్నం, 2గంటలకు అగ్ని గుండాలు, గొలుసు తెంపుట, 4గంటలకు శ్రీమల్లన్న స్వామి వారి బోనాలు, 6గంటలకు ఎల్లమ్మ తల్లి బోనాలు, తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మానుక మహేష్‌యాదవ్, అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శంకర్‌యాదవ్, వైస్ చైర్మన్ శివన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తి రాజు, వీరేష్ యాదవ్, ఉపాధ్యక్షులు మానుక రవీంద్ర యాదవ్, గొంటి సత్యనారయణ యాదవ్, మానుక కమలాకర్ యాదవ్, బాలరాజ్‌యాదవ్, నర్సింగ్ యాదవ్, జాయింట్ సెక్రటరీలు బండారి వీరన్ యాదవ్, రాజేష్ యాదవ్, గడ్డం సుధాకర్‌యాదవ్, భాస్కర పరమేష్ యాదవ్, అంబరి కుమార్ యాదవ్, కోశాధి కారి సర్వశ్రీనువాస్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగభూషన్ యాదవ్, గొంటి మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, సత్యనారాయణ యాదవ్, కుమారి యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు సులోచనమ్మ యాదవ్, మానుక యాదమ్మ యాదవ్, దాసు యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి ప్లాట్లు కాపాడండి

**మొదటి పేజీ తరువాయి..**



ప్లాట్లను చదును చేసిన దృశ్యం

5 ఎకరాలులోని కొంత భూమి సర్వే నెంబరు 386 కాదని 385 సర్వే నెంబరు అని ఆక్రమణకు వచ్చిన రియల్టర్లు వాదిస్తున్నారని బాధితులు మీడియాకు వివరించారు. తమ ఇళ్ళ స్థలాలకు సంబంధించిన దస్తావేజులులో స్పష్టంగా సర్వే నెంబరు 386 అని ఉందని వారు తెలిపారు. పక్క సర్వే నెంబరును తీసుకుని వచ్చి తమపై రుద్దుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓఆర్‌సి తీసుకుని న్యాయస్థానికి వెళ్ళి ఇంటీరియమ్ ఇంజక్షన్ ఆర్డర్‌తో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోర్టు ఆర్డర్‌లో ఎక్కడా కూడా భూమిని స్వాధీనం చేసుకోమని లేదని తెలిపారు. అక్రమంగా తమ ప్లాట్లును కబ్జా చేస్తున్నారని పోలీసు, రెవెన్యూ యంత్రాంగానికి విన్నవించినా పెద్దగా స్పందన లేదని బాధితులు పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్‌పై పూర్తి నమ్మకం ఉందని ఆయన మాత్రమే తమకు న్యాయం చేయగలరని చెప్పారు. 166 జీఓ ప్రకారం ఎల్ఆర్ఎస్ ధరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో కోర్టులో స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని వివరించారు. కేసులు పూర్తయిన తరువాత ఎల్ఆర్ఎస్‌లు ప్రభుత్వం క్లియర్ చేయాలని న్యాయ స్థానం స్పష్టం చేసిందన్నారు. గ్రీన్ ఫీల్డ్స్‌లో ప్లాట్లు ఉన్న ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యను వివరిస్తామని వారు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్



నాచారంలో పేట్రియాట్స్ క్రికెట్ అకాడమిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

నాచారం, మార్చి 3 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నాచారంలో ఈఎస్ఐ హాస్పిటల్ సమీపంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన పేట్రియట్స్ క్రికెట్ అకాడమిని ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేట్రియాట్స్ క్రికెట్ అకాడమి యువ ప్రతిభను అభివృద్ధి చేయడానికి క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ డా.ఆర్.లింబాద్రి, రిటైర్డ్ జడ్జి డా. నిమ్మనారాయణ, కేయూ రిటైర్డ్ విసిస డా.ఆర్.సాయన్న, సిఐడీ రిటైర్డ్ ఎస్పీ.ఎస్.జాన్ వెస్లీ, చీఫ్ కోచ్ అజయ్‌కుమార్ సంగెం, బిఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, మల్లేష్ యాదవ్, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాక్సింగ్ కోచ్ చిరంజీవి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముక్తేశ్వర్‌రావు, ఈమని చిరంజీవి, శ్రీనివాస్

నాంపల్లి, మార్చి 3 ప్రభాతవార్త : బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవు లపల్లి రామానుజరావు కళామందిరంలో హూమన్ వెపన్ సంస్థ ఆధ్వర్యంలో భారత జాతీయ బాక్సింగ్ మాజీ కోచ్ ఈమని చిరంజీవి జీవిత చరిత్ర 20 20 చదరపు అడుగులు పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ప్రముఖ రచయిత వి.శ్రీనివాస భాను రచించిన ఈ పుస్తకాన్ని రాష్ట్ర పూర్వ దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.ముక్తేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించి ఈమని చిరంజీవి స్ఫూర్తిదాయకమైన జీవిత చరిత్రను ప్రపంచానికి తెలియజేయడం హర్షదాయకమని రచయితను అభినందించారు. బాక్సర్‌గా, అంతర్జాతీయ కోచ్‌గా చిరంజీవి సాధించిన ఘనతలను వక్తలు ప్రస్తుతించారు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, కామన్వెల్త్ మెడలిస్ట్ నిఖత్ జరీన్, అంతర్జాతీయ బాక్సర్లు చిరంజీవి శిష్యులు కావడం చెప్పుకోదగ్గ విషయం.



బిజెపి సీనియర్ నేతలు లక్ష్మీనారాయణ, చిక్కిరి బిక్షపతి యాదవ్‌ల నాయకత్వంలో నార్సింగి మున్సిపల్ బిజెపిలో భారీ ఎత్తున చేరిన వివిధ పార్టీల నాయకులు, యువకులు



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

## సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు**

దుండిగల్, మార్చి 3 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంక్షేమసంఘాల నాయకులు, కాలనీవాసులు ఆదివారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ సానుకులంగా స్పందిస్తూ సమస్యలను త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోలియో చుక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కాలేరు

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఆదివారం జరుగుతున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా బాగ్‌అంబర్‌పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకటొరెడ్డి కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో అందరం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు పోలియో చుక్కలు వేయిస్తున్న తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి పటేల్, డాక్టర్ హేమలత, డాక్టర్ అశ్రితరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలి

**కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి**



పోలియో చుక్కలను వేస్తున్న కార్పొరేటర్ కార్పొరేటర్ పన్నాల

నాచారం, మార్చి 3 ప్రభాతవార్త: నేషనల్ ఇమ్యూనైజేషన్ డేను పురస్కరించుకొని ఆదివారం మల్లాపూర్ డివిజన్‌లో అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. మాదవి పాల్గొన్నారు.

### చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే తలసాని



బేగంపేట మార్చి 3,ప్రభాతవార్త : పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు.ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ పాన్ బజార్ పీహెచ్‌సీలో ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు.

## కంటోన్మెంట్‌కు సిఎం 48 కోట్ల 53 లక్షలు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు

**వెన్నెల గద్దర్**

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: తన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్ బోర్డులో కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టిపిటి (ట్రాన్సర్ ఆఫ్ ప్రాపర్టీ ట్యాక్స్) డబ్బు 48 కోట్ల 53 లక్షల 88 వేలు విడుదల చేసినందుకు బోర్డు తరపున సిఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నెల గద్దర్ చెప్పారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి టిపిటిని రాష్ట్ర ప్రభుత్వ జమలోకి వేసుకుని గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం జరిగిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై రెండు రోజుల క్రితం సిఎంకు విజ్ఞప్తి చేయగానే నిన్న నిధులు విడుదల చేయడం జరిగిందని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆమె తెలిపారు. ఎస్ఎన్‌డిపి కింద గత ప్రభుత్వం అన్ని మున్సిపాలిటిల నాలాలను తీసుకువచ్చి కంటోన్మెంట్ బోర్డులో వదిలివేయడం జరిగిందని, కంటోన్మెంట్‌ను నిర్లక్ష్యం చేయడం జరిగిందని ఆరోపించారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

నిజాంపేట్, మార్చి 3, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ బిఆర్ఎస్ 23వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఎస్‌కె రఫియా బేగం ఆదివారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హను మంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రఫియా బేగం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించలేదని, ఆ పార్టీ అధిష్టానం ఒంటెద్దు పోకడతో బిఆర్ఎస్ పార్టీ సామాన్య ప్రజల నుంచి దూరం అయిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె బిక్కన్‌షా, మరికొందరు నాయకులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద



భక్తులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, మార్చి 3, ప్రభాతవార్త : 130 సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ వీరస్వామి బస్తి నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో జరిగిన పునఃప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిలలో సప్తమాతృకలైన అమ్మవార్లను పూజించడం భాగమని, అమ్మవారిని పూజించడం ద్వారా చీడపీడలు తొలగి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రజల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డాక్టర్ హుస్సేన్, మహమ్మద్ యూసుఫ్, పందిరి యాదగిరి, మన్నే బాలేష్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, సూర్యకాంత్, ఇంద్రారెడ్డి, కుశాల్‌రావు, గజ, సంగమేష్, భరత్ పాల్గొన్నారు.

### కోడ్ వచ్చేలోపే..
### మెట్రో రెండో దశకు శంకుస్థాపన

నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టు మార్గంలో డిపిఆర్ పనులు కూడా ప్రారంభించి కొంతవరకు పూర్తి చేయడంతో మొదట ఆ రూట్‌లోనే పనులు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన తరహాలోనే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే ఒరవడిని కొనసాగిస్తూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే గ్రేటర్‌లో ఎలాగైనా పట్టుసాధించాలనే ధృఢసంకల్పంతో మెట్రో రెండవ దశ పనులను కూడా ప్రారంభించేందుకు సిద్ధమవడంతో పాటు కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు సిద్ధమైంది. కాగా మెట్రో రెండవ దశ పనులకు సంబంధించి 70 కిలోమీటర్ల మెట్రో నిర్మాణానికి సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డిపిఆర్) సిద్ధం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలను ఆదుకుంటుంది : ఎమ్మెల్యే గాంధీ




లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పోరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 3, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలను ఆదుకుంటుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలువురు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన పన్నెండు లక్షల నలభై ఏడు వేల రూపాయల చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపతలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమతలేక ఆసుప్రతిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టి ముక్కల పెద్ద భాస్కర్‌రావు, దొడ్ల రామకృష్ణగౌడ్, కాశినాథ్‌యాదవ్, చంద్రమోహన్ సాగర్, శ్రావణిరెడ్డి, అరవింద్, చిన్న సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్



బాగ్‌అంబర్‌పేటలో పొలియో చుక్కలు వేస్తున్న ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: పిల్లలకు పోలియో చుక్కలను వేసి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేటలోని అయ్యప్ప టెంపుల్ సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమె పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పిల్లలందరినీ చాలా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఆసుపత్రికి చెందిన డాక్టర్ హారిశ్రీ, అబ్బు బాయ్, శివ, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీదలబస్తీ విశ్వశాంతి యువజన సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా నందారం సీతారాం విజయం



రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సన్మానం జరిపి బస్తీ అధ్యక్షుడిగా ఎన్నికైన పత్రాన్ని అందజేస్తున్న సభ్యులు

సికింద్రాబాద్, మార్చి 3 ప్రభాతవార్తః సీతాఫల్‌మండి డివిజన్ బీదలబస్తీ విశ్వశాంతి యువజన సంఘం, రేనుకా ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ముగ్గురు పోటీ పడ్డ ఈ ఎన్నికల్లో నందారం సీతారాం విజయం సాధించారు. ఎన్నికల్లో మొత్తం పోలైన ఓట్లు 346 కాగా సీతారాం 144 ఓట్లు సాధించారు. తన సమీప ప్రత్యర్థి వీఆర్ ప్రసాద్, (గడ్డం ప్రసాద్)కు 110, విద్యాసాగర్‌కు 88 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా నందారం సీతారాం మాట్లాడుతూ బీదలబస్తీ విశ్వశాంతి యువజన సంఘం అధ్యక్షుడిగా బస్తీ ప్రజలు తనమపై ఎంతో నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు.


**VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, Rachita Ramesh W/O Parikshit Linga R/O of 8-2-293/82/A Plot no 1094, Road No 41 Jubilee Hills, Hyderabad (TG) 500033 shall henceforth be known as Rachita Ramesh Linga and have declared same in affidavit no (00629596) sworn before notary S. Laxmi Narayana dated 1st March, 2024.

(Ro.No. 52544)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**

**O.S.NO. 595 OF 2017**

**BETWEEN**

P. Meeniah ... **Plaintiff**

**AND**

P.Jangaiah and Others ... **Defendants**

**To**

12. Pallupu Jaya, W/o.Late Pallupu Raju,R/o 12-15-394, Manikeshwari Nagar, O.U Campus, Hyderabad
13. Vorikuppala Sony, W/o V. Suresh, R/o 1-10-23, Madwin, Kadthal Manda, K.V.Ranga Reddy, Telangana- 509321
14. Pallupu Narender, D/o. Late Pallupu Raju, R/o 12-15-394, Manikeshwari Nagar, O.U Campus. Hyderabad

Whereas the plaintiff has instituted the suit for partition and separation of suit schedule property against you for you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all the material questions relating to the suit or shall be accompanied by some person able to answer all such questions on 14-03-2024 at 10:30 am. In the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of the summon a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence

Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will e heard and determined in your absence.

**(BY ORDER OF THE COURT)**

**GURUMURTHY**

ADVOCATE FORPETITIONER

**ఫారం నం. INC-26**

(కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 నిబంధన 30 అనుసరించి)
ఒక రాష్ట్రం నుండి మరొక దానికి కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క మార్పు కొరకు వార్తా పత్రికలో ప్రచురించవలసిన ప్రకటన
కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్రన్ రీజియన్, హైదరాబాద్, తెలంగాణ వారి సమక్షంలో
కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 యొక్క నిబంధన 30 యొక్క ఉప-నిబంధన (6) యొక్క క్లాజ్ (ఎ) మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) యొక్క విషయంలో
మరియు
HG Chemicle ప్రైవేట్ లిమిటెడ్ దాని నమోదిత కార్యాలయం, ప్లాట్ నెం. A/24, సైట్ II, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్, రంగారెడ్డి-500033, తెలంగాణ, ఇండియా వద్ద కలిగివున్న దాని విషయంలో.

....పిటిషనర్

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద 2024, మార్చి యొక్క 01వ తేదీన శుక్రవారం నిర్వహింపబడిన అసాధారణ సర్వసామాన్య సమావేశంలో పాస్ అయిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ యొక్క మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు నిర్ధారణ కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోవడానికి కంపెనీ ప్రతిపాదించింది, దాని వలన కంపెనీ దాని నమోదిత కార్యాలయాన్ని "తెలంగాణ యొక్క రాష్ట్రం" నుండి "ఆంధ్రప్రదేశ్ యొక్క రాష్ట్రానికి" మార్పు సాధ్యం కోసం వీలవుతుందని తెలియచేయడమైనది.
కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పువే తమ ఆసక్తి ప్రభావితమయ్యేటట్లు వున్నదని భావించే ఏ వ్యక్తి అయినా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం ఫైలింగ్‌ను MCA-21 పోర్టల్ (www.mca.gov.in) పై గానీ లేదా కారణం అందచేయడం లేదా అతని/ఆమె అభ్యంతరాలను అతని/ఆమె యొక్క ఆసక్తి స్వభావం మరియు వ్యతిరేకత యొక్క గ్రౌండ్స్ సపోర్టుతో రీజినల్ డైరెక్టర్‌ను ఈ చిరునామా వద్ద: రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్రన్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068 తెలంగాణకు రిజిస్టర్ పోస్ట్‌ద్వారా ఇ మెయిల్ ID: rd.ser@mca.gov.in, ఈ నోటీస్ ప్రచురణ తేదీ యొక్క 14 (పద్నాలుగు) రోజులలో పంపవలెను. క్రింద పేర్కొనబడిన చిరునామాకు దాని నమోదిత కార్యాలయానికి అప్లికెంట్ కంపెనీకి కాపీతో పంపవలెను.
నమోదిత కార్యాలయం: ప్లా.నెం. A/24, సైట్ II, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్, రంగారెడ్డి- 500033, తెలంగాణ, ఇండియా.

అప్లికెంట్ తరపున మరియు కొరకు
HG Chemicle ప్రైవేట్ లిమిటెడ్
సం/-
హర్షవర్ధన్ గొరినేని
డైరెక్టర్
DIN No : 07311410
తేది: 02.03.2024
ప్రదేశం : హైదరాబాద్

**ఫారం నం. INC-26**

(కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 నిబంధన 30 అనుసరించి)
ఒక రాష్ట్రం నుండి మరొక దానికి కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క మార్పు కొరకు వార్తా పత్రికలో ప్రచురించవలసిన ప్రకటన
కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్రన్ రీజియన్, హైదరాబాద్, తెలంగాణ వారి సమక్షంలో
కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 యొక్క నిబంధన 30 యొక్క ఉప-నిబంధన (6) యొక్క క్లాజ్ (ఎ) మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) యొక్క విషయంలో
మరియు
HG గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ దాని నమోదిత కార్యాలయం A-54, రోడ్ నం.11 ఫిల్మ్‌నగర్, సాయిబాబా ఆలయం దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా వద్ద కలిగివున్న దాని విషయంలో.

....పిటిషనర్

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద 2024, మార్చి యొక్క 01వ తేదీన శుక్రవారం నిర్వహింపబడిన అసాధారణ సర్వసామాన్య సమావేశంలో పాస్ అయిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ యొక్క మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు నిర్ధారణ కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోవడానికి కంపెనీ ప్రతిపాదించింది, దాని వలన కంపెనీ దాని నమోదిత కార్యాలయాన్ని "తెలంగాణ యొక్క రాష్ట్రం" నుండి "ఆంధ్రప్రదేశ్ యొక్క రాష్ట్రానికి" మార్పు సాధ్యం కోసం వీలవుతుందని తెలియచేయడమైనది.
కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పువే తమ ఆసక్తి ప్రభావితమయ్యేటట్లు వున్నదని భావించే ఏ వ్యక్తి అయినా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం ఫైలింగ్‌ను MCA-21 పోర్టల్ (www.mca.gov.in) పై గానీ లేదా కారణం అందచేయడం లేదా అతని/ఆమె అభ్యంతరాలను అతని/ఆమె యొక్క ఆసక్తి స్వభావం మరియు వ్యతిరేకత యొక్క గ్రౌండ్స్ సపోర్టుతో రీజినల్ డైరెక్టర్‌ను ఈ చిరునామా వద్ద: రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్రన్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068 తెలంగాణకు రిజిస్టర్ పోస్ట్‌ద్వారా ఇ మెయిల్ ID: rd.ser@mca.gov.in, ఈ నోటీస్ ప్రచురణ తేదీ యొక్క 14 (పద్నాలుగు) రోజులలో పంపవలెను. క్రింద పేర్కొనబడిన చిరునామాకు దాని నమోదిత కార్యాలయానికి అప్లికెంట్ కంపెనీకి కాపీతో పంపవలెను.
నమోదిత కార్యాలయం: A-54, రోడ్ నం.11 ఫిల్మ్‌నగర్, సాయిబాబా ఆలయం దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా.

అప్లికెంట్ తరపున మరియు కొరకు
HG గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్
సం/-
హర్షవర్ధన్ గొరినేని
డైరెక్టర్
DIN No : 07311410
తేది: 02.03.2024
ప్రదేశం : హైదరాబాద్



శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## యువతకు ఆదర్శ ప్రాయుడు శివాజీ మహారాజ్

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం అగ్గనూర్‌లో ఏర్పాటు చేసి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. చిన్ననాటి నుండి ధైర్య సాహసాలతో ముందుకు సాగాడని, ఎదురొచ్చిన సమస్యలను సంకల్ప దీక్షతో ఎదురించి సాధించాలని సందేశమిచ్చిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో యువత ముందకు నడవాల్సి అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు, రవిగౌడ్, మురళీకృష్ణగౌడ్, కౌన్సిలర్ నీరజ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలి

**గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్**



శివాజీ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రాజాసింగ్

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఆదివారం తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం అగ్గనూర్ గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్య అతిథిగా హాజరై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజాసింగ్ మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర గురించి వివరించారు. ప్రతి ఒక్కరు మన హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని తెలిపారు. మండల నాయకులు, శివాజీ యువజన సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ దుకాణం దహనం

**షాపును పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**



దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు ఓ ఎలక్ట్రికల్ కూలర్ల దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన తాండూరు పట్టణంలోని మార్వాడి బజార్‌లో చోటుచేసుకుంది. శనివారం రాత్రి దుకాణం తాళం వేసి వెళ్లిన తరువాత అకస్మాత్తుగా షాపులో నుండి మంటలు రావడంతో వెంటనే గమనించిన స్థానికులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దుకాణంలో ఎలక్ట్రిక్ పరికరాలు, ప్లాస్టిక్ కూలర్లు ఉండటంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆదివారం విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి కాలిపోయిన దుకాణాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని నిర్వాహకులకు బరోసా ఇచ్చారు. వ్యాపారస్తులందరు ప్రమాద బీమా చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

## శివనామ స్మరణతో జన్మదణ్యం



పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివభక్తులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 03,(ప్రభాతవార్త):** శివనామ స్మరణ చేసిన భక్తుల జన్మదణ్యమవుతుందని గురుస్వామి కొండి యాదయ్య అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో జ్యోతిర్ముడి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. భక్తి భావన ఉన్నవారు ఇతరుల పట్ల ప్రేమానురాగాలు చూపుతారని చెడుపనులు చేయరని పెర్కొన్నారు. శివమాలలు దరించిన భక్తులు ప్రజా శ్రేయస్సు కోసం పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, గణేష్, రవి, శ్రీనివాస్, అంజయ్య, మొగులయ్య, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ముసాయిదా ఓటర్ జాబితా విడుదల

కొడంగల్,మార్చి3 ప్రభాతవార్త ఈనెల 28న నిర్వహించే మహబుబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపెన్నిక ఓటరు జాబితాను ఆదివారం తహశీల్దార్ విజయ్‌కుమార్ విడుదల చేశారు.కొడంగల్ మున్సిపాలిటీ,దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ మండలాల్లోని కౌన్సిలర్లు, ఎంపీటీసీలు,జడ్పీటీసీ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకోనున్నా రని చెప్పారు.మొత్తం 55 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.పోలింగ్‌కు ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పల్స్ పోలియో వ్యాక్సిన్ వేయడంలో తీవ్ర అంతరాయం



అన్నసాగర్‌లో వ్యాక్సిన్ ఇస్తున్న ఆసుపత్రి సూపర్ వైజర్ కయ్యూమ్



అన్నసాగర్‌లో వ్యాక్సిక్ కోసం అంగన్‌వాడీ కేంద్రం వద్ద అంగన్‌వాడీ కార్యకర్త తాళం ఇవ్వక పోవడంతో బయట వ్యాక్సిన్ కోసం కూర్చున చిన్నారులు, తల్లిదండ్రులు

**కోట్‌పల్లి,మార్చి 03, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో ఉదయం పల్స్ పోలియో ప్రారంభించారు. చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న కొద్దిసేపటికే వ్యాక్సిన్ పంపిణీలో తీవ్ర అంతరాయం ఏర్పాడింది. చిన్నారులకు సరిపోయంత వ్యాక్సిన్ లేకపోవడంతో గ్రామంలో సగానికిపైగా చిన్నారులకు వ్యాక్సిన్ పంపిణీలో ఇబ్బంది ఏర్పాడటంతో గ్రామస్థులు ఆశావర్కరు అమృతను ప్రశ్నించారు. తమ పై అడిగిధికారులుతమకు ఈ గ్రామానికి సంబంధించి బూత్ లేదని చెప్పారు అన్నారు. అందుకు గాను తాను మేడంతో మాట్లాడి 2, వ్యాక్సిన్ బాటిల్స్ తెచ్చుకున్నాననిఅయినా సరిపోలేదని ఇంకా ఇవ్వమంటే నువ్వు అడిగినదానికంటే ఎక్కువే ఇచ్చానని పై అధికారి తెలిపారని వివరణ ఇచ్చారు. అనంతరం మీడియాకు సమాచారం తెలవడంతో వెంటనే కోట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సుపర్ వైజర్ కయ్యుమ్ అన్నసాగర్ గ్రామానికి వచ్చి చిన్నారులకు సరిపడా వ్యాక్సిన్ ఇచ్చివెళ్లారు.మండల ఆసుపత్రికి కింద 11,గ్రామాలు ఉండగా కేవలం 7, బూతులు మాత్రమే ఏర్పాటు చేశారు. అందులో కోట్‌పల్లి క్లస్టర్‌కి 3, బూత్‌లు, ఇందులో కోట్‌పల్లికి మరోక్కటి ఇందోల్, ఒగ్లాపూర్ గ్రామాలకు ఏర్పాటు చేశారు. ఎన్నారం క్లస్టర్‌లో రెండు రెండు ఒకటి ఎన్నారం గ్రామంలో ఒకటి బుగ్గపూర్, కోత్తపల్లి, లింగంపల్లి, అదే విధంగా రాంపూర్ క్లసర్ కింద రెండు అందులో రాంపూర్, కంకణాలపల్లి, కంకణాలపల్లితండా, జిన్నారం, గ్రామాలలో బూత్‌లు ఏర్పాటు చేశారు. అదే విధంగా అన్నసాగర్ గ్రామంలో అంగాన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల సైతం పల్స్‌పోలియో వేయడానికి అంగాన్‌వాడీ కార్యకర్త నిరకరించారు. దీంతో ఏమి చేయలో అర్థం కాక అశా వర్కుర్ కనీసం టెబుల్ ఇవ్వలని అడిగి చిన్నారులకు పల్స్‌పోలియో వేయడంగ్రామస్థులు ఉపురి పిల్చుకున్నారు. మండలం లోని కొన్ని చిన్న చిన్నా గ్రామాలలో ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వాపోయారు. ప్రభుత్వం పల్స్ పోలియో బూత్‌ల ఏర్పాటులో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని అధికారుల పని తీరు బాగాలేదని చిన్నారుల తల్లిదండ్రులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యేను కలిసిన మైల్వార్ గ్రామస్తులు

**బషీరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని మైల్వార్ గ్రామస్తులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైల్వార్ గ్రామానికి మీసేవతోపాటు శాశ్వత ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీఎస్పీ నిర్వాహకుడు శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో నవాంద్గి పిఏసిఎస్ చైర్మన్ అజయ్య ప్రసాద్,బషీరాబాద్ మండలం యూత్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి నాయకులు దానం సాయిలు నాగేష్ మున్నూరు వినోద్ విజయ్ యశ్వంత్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న కళ్యాణం, బోనాలు



బోనాల ఊరేగింపులో మహిళలు

**షాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో మల్లన్న కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో మలన్న దేవాలయం వద్ద ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో మల్లన్న, గొల్ల కేతమ్మ కళ్యాణం వైభవంగా జరిపించారు. అనంతరం మహిళలు మల్లన్న, ఎల్లమ్మ బోనాల ఊరేగింపు చేపట్టారు. ఈ బోనాల ఊరేగింపుల్లో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో గ్రామం మర్మోగింది. అగ్గి గుండం తొకే ౖ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## 9న సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన

**మేడ్చల్, మార్చి 3ః ప్రభాతవార్త ః** మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయలో ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన చేయనున్న ఐటీ కారిడార్ ప్రాంగణాన్ని నేడు కాంగ్రెస్ నేతలు పర్యటించి పరిశీలించనున్నారని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీమేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంత్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సందర్శించనున్నారని తెలిపాడు. కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడు.

## శివసేన పార్టీకి మద్దతు పలుకాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్**

**మేడ్చల్, మార్చి 3ః ప్రభాతవార్త ః** శివసేన పార్టీని ఆదరించి మద్దతు పలుకాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ కోరాడు. మేడ్చల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించి, పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాఉడతూ శివసేన పార్టీకి రాష్ట్రంతో పాటు మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో మంచి ఆదరన ఉందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నుండి పోటి చేయనున్నామని అన్నాడు. స్థానిక ప్రజలతో పాటు ఉత్తర భారతీయుల మద్దతు సహకారం లభిస్తున్నదని అన్నారు. ప్రజలు తమ పార్టీని దీపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్, నాగభూషణం, సుమన్, విజయ్, మాదవ్, వినిత్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్



దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో అంబేద్కర్ 100వ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

## అట్టడుగు వర్గాల వారి అభివృద్ధితోనే అంబేద్కర్ ఆలోచనలు నెరవేరుతాయి

**కీసర,మార్చి3,ప్రభాతవార్త:** అట్టడుగు వర్గాల వారి అభివృద్ధితోనే అంబేద్కర్ ఆలోచనలు నెరవేరుతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు.ఆదివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో అంబేద్కర్ 100వ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులలో రిజర్వేషన్ల ద్వారా కొంత మంది మాత్రమే వృద్ధిలోకి వచ్చారని,అట్టడుగు వర్గాల దళిత సోదరులకు అన్యాయం జరుగుతుందని.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సార్థకత చేకూరాలంటే రిజర్వేషన్ల ద్వారా లబ్ధి చేకూరాలని,ఇంకా పేదరికంలో మగ్గుతున్న దళిత సోదరులను వృద్దిలోకి తీసుకురావాలని అన్నారు.టిపిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సమాజంలో అన్ని కులాల,మతాల,వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారని,అందరికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సమానంగా అందుతున్నాయని అన్నారు.అంబేద్కర్ ఏదో ఒక కులానికో,మతానికో చెందిన వ్యక్తి కాదని అతను భరతమాత ముద్దుబిడ్డ అని అన్నారు.ఒక జ్ఞాన సంపన్నుడని,ఆయన స్ఫూర్తితో మనమందరం ఈ దేశాన్ని అన్ని రంగాల్లో మరితం ఉజ్వలంగా ముందుకు తీసుకువేళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు రామారావు,ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి,కౌన్సిలర్లు నాగయపల్లి సుజాత శ్రీనివాస్,మంగళపురి వెంకటేష్,వరగంటి వెంకటేష్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి,ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు,సుమేష్,మాల మహానాడు సంఘం అధ్యక్షులు గుజ్జక పరశురాం, మాల సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్,ప్రధాన కార్యదర్శి సాయి బాబా,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు,ముదిరాజు సంఘం అధ్యక్షులు ఈత రాజు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజు,మాల సంఘం సభ్యులు చంద్రమౌళి,మహేందర్, చెన్నయ్య,శ్రీనివాస్,గౌతంరాజు,లక్ష్మణ్,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి బోనాలు

**-బోనాల పండుగల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు**



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**కొత్తూర్, మార్చి 3, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి బోనాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జిల్లా జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్ పాల్గొని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో మల్లన్న స్వామికి బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, మాజీ ఉమ్మడి మండలాల ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కళ్లెం నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ శంకరయ్య, దేశాల భీమయ్య, వనం బాల్‌రాజ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఎంపీ అభ్యర్థిగా రాజేందర్ ఖరారుపై ఎంపిపి హర్షం

**ఘట్‌కేసర్, మార్చి 3, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను ప్రకటించడంతో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆయనను కలిశారు. మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను బిజెపి అధిష్టానం ఖరారు చేయగా ఆదివారం ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు నాయకులు ఈటల నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కండువాతో సన్మానించారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరిపై కాషాయం జెండా ఎగరడం ఖాయమని ఎంపిపి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల్లో విశేషమైన ఆధరణ ఉందని, తెలంగాణ ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎంపిపి వెంట సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బసవ రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.



నాలుగు ప్రభుత్వం ఉద్యోగాలకు అర్హత సాదించిన నేదునూరు వాసి సయ్యద్ అల్ఫాను సత్కరించిన రాష్ట్ర ఎస్‌సి కమీషన్ మాజీ సభ్యులు చిలుకమ్రరి నర్సింహ్మా

## ఉద్యోగాల సాధనలో అల్ఫా సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకం : చిలుకమర్రి

**కందుకూరు, మార్చి 3, ప్రభాతవార్త:** మట్టిలో మానిక్యంలా మెరిసిన సయ్యద్ అల్ఫా నేటి యువతకు స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ఎస్‌సి కమీషన్ మాజీ సభ్యులు చిలకమ్రరి నర్సింహ్మా పేర్కొన్నారు. మండల పరిదిలోని నేదునూరు గ్రామానికి చెందిన సయ్యద్ సల్మాన్ భార్య సయ్యద్ అల్ఫా ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలకు జరిగిన పోటీ పరీక్షలలో పాల్గొని ఏకంగా నాలుగు ఉద్యోగాలకు అర్హత సాదించారు. ఈ సందర్భంగా చిలుకమ్రరి అధివారం నేదునూరు గ్రామంలో అల్ఫా నివాసానికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బార్య విజయానికి తనవంతు ప్రోత్సాహం అందించిన అల్ఫా భర్త సయ్యద్ సల్మాన్‌ను అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతు మారు మూల ప్రాంతాలలో జీవనం సాగిస్తు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలలో అర్హత సాదించడం అభినందనీయమని కృషి పట్టుదల ఉంటే సాదించలేదనిది ఏది ఉండదని అల్ఫా నిరూపించారన్నారు. అల్ఫా ఎంచుకున్న రం గం విద్యారంగానికి సంబందించినది కావడం మారుమూల ప్రాంతాలపైన ప్రజపైన అవగాహన ఉన్న వ్యక్తిగా గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే వారికి సేవలందించే అవకాశం రావడం పల్లె ప్రజల అదృష్టం అన్నారు. తాను సాదించిన విజయాలకు మార్గాలను యువతకు అందించాలని పల్లెలోని యువత ఎక్కడా తీసిపోరనే విదంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిద్దెల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీ వ్యక్తి మృతి

**కందుకూరు, మార్చి 3, ప్రభాతవార్త:** టిప్పర్ డీకోని వ్యక్తి మృతి చెందిన సంఠటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిదిలో జరిగింది. అదివారం ఉదయం కందుకూరు సమీపంలో జరిగిన ఈ ప్రమాదం వివరాలు పోలీసులు స్తానికుల కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నాయి. కందుకూరు గ్రామానికి చెందిన కొమ్మగళ్ళ బిక్షపతి (46) అదివారం ఉదయం 8.30 గంటల సమయంలో తన హోండా మోటారు సైకిల్‌పైన కందుకూరు గ్రామం నుండి కందుకూరు చౌరస్తావైపు వస్తుండగా మండలకేంద్రానికి సమీపంలో మేకలమండి వద్ద ఎదురుగా వచ్చిన డిసిఎం వాహనం అతివేగంగా ఎదురుగా వచ్చి బిక్షపతి ప్రయానిస్తున్న మోటారు సైకిల్‌ను బలంగా డీకొట్టడంతో బిక్షపతి తలకు తగిలిన గాయంతో తీవ్ర రక్తశ్రావం జరుగగా అతను ప్రమాద స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగం అజాగ్రత్త కారణమని స్తానికులు పేర్కోన్నారు. ప్రమాద ప్రాంతంనుండి తప్పించుకు పోయిన టిప్పర్ డ్రైవర్ నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెల్లి లోంగిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య లింగమ్మ పిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేసుకుని మృతదేహాన్ని పిఎం నిమిత్తం అసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదాల ఘటనలపైన సిఐ మక్బూల్‌జాని స్పందిస్తు వాహన చోదకులు వాహనాలు నడిపే సమయంలో భద్రతా చర్యలలో బాగంగా నిబందనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహన దారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా తలకు హెల్మెట్ దరించాలని, కార్లు నడిపేవారితోపాటు వాహనంలో ప్రయానించే వారు తప్పని సరిగా సీటు బెల్టులు రదించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు లేని వారు వాహనాలు నడపరాదని పిల్లలకు వాహనాలు నడిపేందుకు అవకాశం ఇవ్వరాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు నిబందనలు అతిక్రమిచే వారిపైన ఖటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ మక్బూల్‌జానీ హెచ్చరించారు.

## రైతులు, వృద్ధులకు సన్మానం



రైతులు, వృద్ధులను సన్మానిస్తున్న సిజీఆర్ సభ్యులు

**కడ్తాల్,మార్చి 03 ప్రభాతవార్త :** కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ వారి సహకారంతో కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన పర్యావరణ బాలచైతన్య కేంద్రంలో నేడు విద్యార్థులచే యోగాసనాల ప్రదర్శన, వృద్ధులకు, రైతులకు సన్మానం అనే కార్యక్రమం గ్రామ ఇంచార్జ్ కాసాని మమత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ బాల చైతన్య కేంద్రాల నిర్వాహకులు రజనికాంత్ ముఖ్య అతిథిగా హాజరై రైతులు దేశానికి వెన్నముక వంటి వారని, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, భారతదేశం అన్నపూర్ణ దేశంగా మరి ప్రపంచ దేశాలకు అన్నంపెట్టే విధంగా మారాలని అందుకనుగుణంగా ప్రభుత్వాలు రైతన్నలకు ఆసరాగా నిలవాలని అన్నారు. వృద్ధుల పట్ల పిల్లలు ప్రేమ, గౌరవం కలిగి ఉండాలి అందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో యోగాసనాల ప్రదర్శనా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోని వృద్ధులను, రైతులను సన్మానించి అందరికి అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలకూర్ల రాములు (ఎంపిటిసి), లాలికోట నర్సింహ, కసాని ఉమా, సంగెం నాగరాణి, రైతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభం

**కడ్తాల్,మార్చి 03 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు సమక్షంలో వంద రోజుల అంబలి రాగిజావా వితరణను ఆదివారం స్థానిక పాల శీతలీకరణ కేంద్రం వద్ద ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటిసి జరుపుల దశరథ్‌నాయక్, లయన్స్ క్లబ్ కార్యనిర్వహణ పర్యవేక్షణ అధ్యక్షులు (పిడిసి) చెన్నకిషన్‌రెడ్డి, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గంపశ్రీను, జోగు వీరయ్య, బిచ్చనాయక్, మల్లప్ప, లక్ష్మయ్య, రామకృష్ణ, గణేష్, సురేష్, కుమార్, పాండు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

